# Goldmedal Electricals to set up ₹ 125-cr plant in Hyderabad.

## Coverage: **: Andhra Jyothi**

*Date : August 09th, 2019*

### హైదరాబాద్‌లో గోల్డ్‌మెడల్ ఫ్యాన్ల ఫ్యాక్టరీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): విద్యుత్ స్విచ్‌లు, వైర్లు, కేబుళ్లు, ఎల్ఈడీ లైటింగ్ తదితరాలను తయారు చేసి విక్రయిస్తున్న గోల్డ్‌మెడల్ కంపెనీ ఫ్యాన్ల తయారీకి హైదరాబాద్‌లో ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనుంది. దాదాపు రూ.125 కోట్లతో దీన్ని ఏర్పాటు చేస్తున్నట్లు గోల్డ్ మెడల్ ఎలక్ట్రికల్స్ డైరెక్టర్ ప్రవీణ్ జైన్ తెలిపారు. కంపెనీకి రాజస్థాన్, ముంబయి, విజయవాడల్లో ప్రస్తుతం ప్లాంట్లు ఉన్నాయని.. ఫ్యాన్ల వ్యాపారంలోకి ప్రవేశించే ఉద్దేశంతో హైదరాబాద్‌లో దీన్ని ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. వచ్చే ఏడాది కాలంలో హైదరాబాద్ ప్లాంట్‌లో ఉత్పత్తి ప్రారంభం కాగలదన్నారు. గత ఆర్థిక సంవత్సరం రూ.1,400 కోట్ల టర్నోవర్‌ను నమోదు చేశామని.. వచ్చే మూడు నుంచి అయిదేళ్లలో రూ.5,000 కోట్ల అమ్మకాలను లక్ష్యంగా పెట్టుకున్నామని ప్రవీణ్ జైన్ వివరించారు. రెండు, మూడేళ్లలో పబ్లిక్ ఇష్యూకు వచ్చే ప్రతిపాదన ఉన్నట్లు చెప్పారు. భవిష్యత్తులో విస్తరణ కార్యక్రమాల్లో భాగంగా గృహోపకరణాలను కూడా తయారు చేయనున్నామని. వీటిని హైదరాబాద్ ప్లాంట్‌లో తయారు చేస్తామని జైన్ తెలిపారు.